లభించు చోట్లు:

హైదరాబాద్: కాళిదాస్ రేడియోస్, బ్యాంకు వీధి, చిమల్లి రేడియోస్, అబిడ్‌రోడ్

సికిందరాబాద్: కర్నాటక్ మ్యూజిక్ హౌస్, ఆర్.పి.రోడ్

గుంటూరు: దాస్ అండ్ కో, గాంధీ పార్కురోడ్ ఇంకను ఆంధ్రలో పలు పూళ్లలో వున్న డీలర్ల వద్ద కూడా,

డాక్టరవండి

పోస్టుద్వారాహోమియోపతి పదివి ఎమ్.డి.పొందండి స్పెషల్ మా పొందండి, ఉచిత ప్రాస్పెక్టసులకు దరఖాస్తు చేయండి.

HIND HOMEOPATHIC COLLEGE, (ABS), Sonepat (Hariyana).

రు. 15/- వాయిదాలపై పొందండి

జూలై '68 ట్రాన్సిస్టర్ (జపానీస్ మోడల్) నమ్మకమైన వి. ఇండియాలోని ప్రతి పట్టణానికి, గ్రామానికి పంపించబడును ధర; రు: 225/- ఈ రోజే మీ ఆర్డర్లు బుక్ చేయండి

ఏజంట్లు కూడా కావలెను

NATIONAL ENGG. CO., P.B. Nom 1080, DELHI-6.

ప్రకటన

1968-69 సంవత్సరానికి ఆహారానికి సంబంధించిన పదార్థాలు ఆసుపత్రికి కావలసిన ఇతర వస్తువుల సరఫరాకు టెండరు.

ఈ జిల్లాకు చెందిన దిగువ తెల్పిన ఆసుపత్రులకు 1-7-68 నుండి 31-8-69 వరకు దిగువ గ్రూపులలో ఆహారానికి సంబంధించిన పదార్థాల సరఫరాకు డూప్లికెట్‌లో సీల్డు టెండర్లు 10-6-68 సోమవారం మధ్యాహ్నం 2-00 గంటల వరకు జిల్లా వైద్య ఆరోగ్యధికారి, మహబూబ్ నగర్ కు పంపవలెను

1. ప్రభుత్వ ఆసుపత్రి వనపర్తి
2. " " కల్వకుర్తి
3. " " నారాయణపేట
4. " " మక్తల్
5. " "నాగర్ కర్నూల్
6. " " అచ్చంపేట
7. " " కోస్గి
8. " " షాద్ నగర్
9. " " గద్వాల్
10. " " అమరాబాద్
11. " " జాడ్చర్ల
12. " " ఆలంపూర్
13. " " కొడంగల్
14. " " ఆత్మకూరు
15. " " కొల్లాపూర్
16. " " లింగాల్
17. " "కుష్టు కంట్రోల్ యూనిట్ ఆసుపత్రి నారాయణ పేట.

గ్రూపులు

1. ప్రొవిజన్ అండ్ ఆయిల్ మన్ స్టోర్స్
2. పాలు, పెరుగు, వెన్న
3. బ్రెడ్, బన్, బిస్కట్లు
4. మాంసం, గుడ్లు, పండ్లు, చేప.
5. బొగ్గు వంట చెరుకు.

టెండరు నిబంధనల కాపీలు, ప్రతి ఆసుపత్రికి కావలసిన వస్తువుల షెడ్యూలు టెండర్ ఫారాల రెండు కాపీలు, ప్రతి గ్రూపుకు రు: 5-00, చెల్లించి జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి, మహబూబ్ నగర్ నుండిపొందవచ్చును టెండర్ ఫారం ఖరీదు: రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఏ బ్రాంచిలోనైనా లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా ఆంధ్ర ప్రదేశ్ లోని ఏ ప్రభుత్వ ట్రెజరీలో నైనా విడిచలానా లో XXIII మెడికల్ అకౌంట్సు పద్దు క్రింద చెల్లించవలెను టెండర్ ఫారాల అమ్మకమునకు సేల్స్ టాక్స్ 0-10 పైసలు (పది పైసలు మాత్రమే) ప్రతి గ్రూపుకు సగదులో టెండర్ ఫారాలు యిచ్చే సమయంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారికి చెల్లించవలెను.

ప్రతి టెండరు వెంట తహసీల్దారుచేసే వంతకం చేసి 1967 అక్టోబరు 1వ తేదీలోపు యివ్వబడిన సాలవెన్సీ సర్టిఫికెట్ లేదా గెజిటెడ్ ఆఫీసర్ చే రూఢిపరచిన ట్రూకాపీని జత పరచవలెను.

నిబంధనలు, టెండర్ ఫారాలు దిగువ తెల్పిన వారు: 15-5-68 నుండి 7-6-68 వరకు పని రోజుల్లో ఉ: 10-30 నుండి 5-00 గంటల మధ్యన అమ్మెదరు ఈ తేదీ తర్వాత టెండరు ఫారాలకి దరఖాస్తు స్వీకరించరు. ఇతర వివరాలు జిల్లా వైద్య ఆరోగ్యాధికారి మహబూబ్‌నగర్ నుండి పొందవచ్చును.

జిల్లా వైద్య ఆరోగ్యాధికారి
మహబూబ్‌నగర్



హుబ్లీ రైల్వే వర్క్‌షాపులో ఒక దృశ్యం

హుబ్లీ రైల్వే వర్క్‌షాపు

"గుర్రపు నాడా యేకదా! పోతే పోయింది లెమ్మనుకొని అశ్రద్ధ చేసిన రాజు రాజ్యమే పోగొట్టుకొన్నాడని కథ.

గుర్రమైనా, కారైనా లేక రైలింజనైనా ఎప్పటికప్పుడు అవసరమైన శ్రద్ధతీసుకొనకపోతే అనర్థాలు తప్పవు. మరీ ముఖ్యంగా లడలాడిమండి ప్రయాణాలకు, ప్రాణాలకు బాధ్యత వహించవలసిన రైల్వేలు ఇంజను, రైలుపెట్టెలు గూడ్సువ్యాగన్లు, పట్టాల విషయంలో ఎంతో జాగ్రతగా వ్యవహరించవలసిన వస్తుంది. ఏ మాత్రం అలక్ష్యానికి, అజాగ్రతకు ఆస్కారం కలిగినా అపార జన నష్టం, ధననష్టం కలగవచ్చు.

రైల్వేలు ఈ అవసరాన్ని గుర్తించి రైళ్లు భద్రతకు చేతనైనంతవరకు ఏర్పాట్లు చేసుకొన్నాయి. ఈ ఏర్పాట్లలో భాగమే దేశంలో అక్కడక్కడ వెలకొల్పిన వర్క్‌షాపులు.

దేశంలోని మీటర్ గేజి రైలు వర్క్‌షాపులన్నింటిలోకి అజ్మీర్-గోరఖ్‌పూర్ తర్వాత హుబ్లి వర్క్‌షాపు రాలా పెద్దది. దక్షిణ మధ్య రైల్వేలో బ్రాడ్ గేజి లైన్లు రైలింజన్లు, రైలు పెట్టెలు, వ్యాగన్ల అవసరాలు తీరుస్తున్న లాలాగూడా వర్క్‌షాపుకంటె కూడా ఇది పెద్దది.

3188కిలోమీటర్ల మీటరుగేజి రైలు మార్గంకలిగినదక్షిణమధ్యరైల్వేకు హుబ్లి వర్క్‌షాపు ప్రయోజనం ప్రత్యేకించి వివరించవలసిన ఘనిలేదు. దక్షిణ మధ్య రైల్వే మండలంలో ఒక మూలగా ఉన్నప్పటికీ ఈ మండలానికేగాక పొరుగు మండలంలో కొంత ప్రాంతానికి కూడా హుబ్లి వర్క్‌షాపు ఉపయోగపడుతున్నది

40 ఎకరాల విస్తీర్ణం

హుబ్లి వర్క్‌షాపు దేశంలోని పురాతనమైన వర్క్‌షాపులలో ఒకటి. అలనాటి దక్షిణ మరాటా రైల్వేకోసం 1885వ సంవత్సరంలో ఇది నిర్మితమైనది అప్పట్లో మీటర్ గేజి మారాల కేంద్ర కార్యస్థానమైన ధార్వార్ కు సమీపంగా ఉండేటట్టు వర్క్‌షాపు వెలసింది. ధార్వార్ కు వర్క్‌షాపు ఉన్న హుబ్లి పన్నెండు మైళ్ళ దూరం మాత్రమే. 1919లో మద్రాసు-సదరన్ మరాటా రైల్వే అవతరణ జరిగినప్పుడు ఈవర్క్‌షాపు స్థాయి పెరిగింది. విజయవాడ (అప్పట్లో బెజవాడ అనేవారు) నుండి మార్మాగావ్ వరకు వ్యాపించిన మీటర్ గేజి మార్గాలన్నింటికి ఇది ఉపయోగపడుతుండేది. 1951 ఏప్రిల్ 14న రైల్వేల పునర్ వ్యవస్థీకరణ జరిగి దక్షిణ రైల్వే ఏర్పాటైనప్పుడు సైతం తలకుమించినదైనా హుబ్లి వర్క్‌షాపు భారాన్ని మోసింది.

హుబ్లి వర్క్‌షాపు యేటా 168 ఇంజన్లను, 1728 రైలు పెట్టెలను, 4200 వ్యాగన్లను సమగ్రంగా మరమ్మతులు (ఓవర్ హాల్) చేసి మాట ఇచ్చిన సమయానికి త్రిప్పిపంపిస్తుంటుంది.

మీటరుగేజి మార్గంలో "టు రిటర్న్ ..." అంటూ సంవత్సరం వ్రాసి ఉన్న ప్రతి రైలు పెట్టె, వ్యాగను ఆ గడువు నాటికి వర్క్‌షాపునకు చేరవలసిందే. ఆ విధంగా వచ్చిన ఇంజనును, రైలు పెట్టెను, వ్యాగను వర్క్‌షాపులో ఏ భాగానికి ఆ భాగం పూడదీసి చెడిపోయిన భాగాలకు కొత్తవి వేసి, ఎక్కడా లోపాలు లేకుండా చూసి మళ్ళీ ఎక్కడి ఎక్కడ బిగిస్తారు. అంటే ఇలా "ఓవర్ హాలింగ్" చేసిన తర్వాత నిర్ణయించిన కాలం వరకు వాటికి డోకా ఉండదు. ఇలా రైలింజన్లు, పెట్టెలు, వ్యాగన్లను పూడదీసి మళ్ళీ బిగించడం ఎంతో యాతనతో కూడుకొన్న పని. ఒక్క రైలింజనులో మూడు వేల పైచిలుకు విడిభాగాలు ఉంటాయట రైలింజనును పూడదీసి బాగుచేసి, మళ్ళీ బిగించడానికి సగటున 35000 రూపాయల వరకు ఖర్చుకాగలదని అంచనా. రైలు పెట్టెలకు 1200 నుండి 2300 రూపాయల వరకు వ్యాగన్లకు 600 రూపాయల వరకు [illegible]

పెద్దట్లో వర్క్‌షాపులో రైలింజనును పూడదీసి బాగుచేయడానికి పదిహేను రోజుల వ్యవధిపడుతుంది.

ప్రతి నెలా కనీసం పదిహేను రైలింజన్లను ఇక్కడ బాగుచేస్తారు. వ్యాగన్లను బాగుచేసి పంపడానికి మూడు రోజులు చాలు. వ్యాగన్లు ప్రతి మూడు సంవత్సరాలకుఒకసారి వర్క్‌షాపునకు వస్తుంటాయి.

వర్క్‌షాపులో అభ్యాదిత ప్రాంత విస్తీర్ణం 28000 చదరపు మీటర్లు పదిహేడు మీటర్ల పొడవు పట్టాల మార్గాలు ఉన్నాయి.

వర్క్‌షాపులో సౌకర్యం కోసం ఒక్కొక్క తరహా పనికి ఒక్కొక్క విభాగం

పి. వెంకటేశ్వరరావు

ఏర్పాటుచేశారు-బాయిలర్, స్క్రాపేజి ఫౌండ్రి అండ్ పాటర్న్; మెషిన్; మిల్‌రైట్ మొదలైన భాగాలు ఇటువంటివే ప్రతిచోటా ఖరీదైన ఆధునిక యంత్ర పరికరాలు ఉన్నవి. ఇవన్నీ ఎప్పుడో విదేశాల నుండి తెప్పించినవే. (ఇప్పుడు కొత్తగా ఏవైనా యంత్ర పరికరాలు అవసరమైతే హైదరాబాద్‌లోని హిందుస్తాన్ మెషిన్ టూల్స్ సంస్థకు ఆర్డర్లు పంపగలమని వర్క్‌షాప్ మేనేజర్ వివరించారు.)

మీటర్ గేజి రైలింజన్లకు సంబంధించినంతమట్టుకు ఏ పనిముట్టు కావలసి వచ్చినా, పరికరం లేక సాధనం కావలసి వచ్చినా ఈ వర్క్‌షాపులోనే తయారు చేయడానికి కావలసిన సౌకర్యాలు ఉన్నాయి. "ప్లంజర్లు" "పంపింగ్ సెట్టు"లు "స్యాండ్ బ్లాస్టింగ్ మిషిన్లూ", ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్లకు పనికివచ్చే రాగితీగ మొదలైన కొన్ని వస్తువులను లోగడ దిగుమతి చేసేవారు. ఇప్పుడు వీటిని కూడా ఇక్కడే తయారుచేస్తున్నారు.

ఈ విధంగా వర్క్‌షాపు లక్షలాది రూపాయల విదేశ మారకద్రవ్యాన్ని ఆదాచేయగలుగుతున్నది.

పనికిరాని రేకు ముక్కల నుండి "గ్రోవర్ వాషర్లు", ఫింగర్ లిఫ్టులను తయారుచేస్తున్నారు.

మారుతున్న అవసరాల దృష్ట్యా రెండు సంవత్సరాలుగా ఒక కోటి నలభై లక్షల రూపాయల వ్యయంతో వర్క్‌షాపును అభివృద్ధిపరిచే కృషి జరుగుతున్నది. మరి కొద్ది నెలలకు గాని ఈ కార్యక్రమము పూర్తికాదు వర్క్‌షాపులో 3800 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఇందులో వివిధ శ్రేణులకుచెంది సూపర్ వైజర్ల సంఖ్య 300 దాటుతుంది. వర్క్‌షాపులోని పడు మెయింటెనెన్స్ షెడ్డులలోనూ వివిధ పనులను అజమాయిషీ చేయడం వారి బాధ్యత.

నెలకు 18 లక్షల ఖర్చు

వర్క్‌షాపు నిర్వహణకుగాను ప్రతి నెలా 18 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నది. ఇందులో 9 లక్షలు జీతాలకే సరిపోతుంది. ఉత్పాదక శక్తిని పెంచడానికిగాను 1961లో ప్రవేశపెట్టిన ప్రోత్సాహక పథకం క్రింద మరో 75 వేలు ఖర్చు అవుతుంది. ప్రోత్సాహక పథకం 2640 మంది సిబ్బందికి వర్తిస్తుంది.

"క్లెయిమ్ అప్రెంటిసులు", "అప్రెంటిసు మెకానిక్కుల" కోసం, వర్క్‌షాపులో శిక్షణ సౌకర్యాలు కల్పించారు. ప్రస్తుతం 80 మంది అభ్యర్థులు శిక్షణ పొందుతున్నారు. వీరిలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. మరో 90 మందిని తీసుకోవాలని వర్క్‌షాపు అధికారులు యోచిస్తున్నారు.

ఐదుపైసలకు ఫలహారం

మిగతా రంగాలలో పరిస్థితులతో పోలిస్తే రైల్వేలకు సిబ్బందితో పేచీలు తక్కువనే చెప్పాలి. హుబ్లి వర్క్‌షాపు సిబ్బందికి సమ్మె ఆలోచన ఇంతవరకు ఎప్పుడూ కలగలేదంటే ఆశ్చర్యపడనవసరం లేదు. అంటే వారికి సమస్యలు లేవని కాదు, ఉన్నాయి. ఏతే సంఘ[illegible]

తింపులు, చర్చలద్వారా పరిష్కరించుకోవడానికే వారు ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల జీతాల నిరాకరణ ద్వారా సిబ్బంది నిరసన ప్రదర్శనలు చేసారు, సమ్మె ప్రయత్నం లేకుండానే వారి సమస్యలు పరిష్కారమౌతాయని సిబ్బంది నాయకుల దృఢవిశ్వాసం.

సిబ్బందికోసం మేనేజ్‌మెంట్ కల్పించిన సౌకర్యాలలో చౌకగా కాఫీ టీ ఫలహారాలు లభింపజేయడం ఒకటి. లాభ నష్టాలు లేని రీతిలో సిబ్బంది కోసం నడుపుతున్న క్యాంటీన్‌లో ఏ వస్తువైనా ఐదుపైసలకే లభిస్తుంది. క్యాంటీనులో సరఫరా చేసే వస్తువులు సిబ్బందికి పూర్తి సంతృప్తి కలిగించనప్పటికీ మొత్తంమీద క్యాంటీను ఉపయోగకరముగా ఉన్నదని అంతా అంగీకరిస్తారు.

సమస్యలు ఉన్నప్పటికీ మేనేజ్‌మెంటుకు, సిబ్బందికి మధ్య సుహృద్భావం ఉన్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. ఇది ప్రత్యేకించి పేర్కొనదగిన శుభలక్షణం.

నాలుగవ ప్రణాళిక కాలంలో మీటర్ గేజి పాదాతలన్నింటిని ఈవర్క్‌షాపునకే అప్పగించడం జరుగుతుంది. అంటే అప్పటికి వర్క్‌షాపు పని పెరుగుతుంది. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకొని వర్క్‌షాపు అభివృద్ధికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చేయవలసిన అభివృద్ధి ప్రయత్నాలు చేయకుండా పనిభారాన్ని పెంచితే ఇబ్బందులు రాగలవని వర్క్‌షాప్ నిర్వహణాధికారులు రైల్వే పాలకవర్గానికి స్పష్టం చేసినట్టే కనిపిస్తున్నది.

దొంగతనాలు

రైల్వే ఆస్తులచోరీ ఎక్కువైపోయిన ఈ రోజులలో ఈ విధమైన నష్టాన్ని నివారించేటందుకు పరిశోధనలు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

1967వ సంవత్సరంలో ప్రజల వస్తువులను చోరీచేసిన 241 మందిని, రైల్వే సొత్తునుకాజేసిన 228మందిని రైల్వేరక్షణ దళంవారుపట్టుకొన్నారంటే రైల్వేలలో దొంగతనాలు ఎంతఎక్కువో ఊహించవచ్చు. రైల్వే వస్తువులలో దొంగల దృష్టిని ఆకర్షించేది ముఖ్యంగా రాగి. ఎక్కడైనా రాగి తీగ కనిపిస్తేదొంగకు అదొక ప్రత్యేక ఆకర్షణ. అందుచేత సాధ్యమైనంతవరకు రాగి బదులు మరే దైనా లోహాన్ని వాడటానికి దొంగకు వస్తువు చేజిక్కకుండా చేయడానికి అనేక కొత్త మార్పులను చేస్తున్నారు. మార్పులుచేసిన తర్వాత దొంగతనాల వల్ల కలిగిన మొత్తం నష్టం తగ్గింది. ఐతే ఇట్టి మార్పుల తర్వాత వచ్చిన ఒక పేచీకూడా ఉన్నది.

గతంలో ఒకానొకపరికరం కాలూకు రాగి తీగమాత్రమే పోకుండేది. ఇప్పుడు వాటిని మార్చిన తర్వాత రాగి తీగ మట్టుమే పోకుండా మొత్తంపరికరం గల్లంతైన సందర్భాలు ఉన్నాయి!

లడ్డు చీపుర్లు

హుబ్లి వర్క్‌షాపు సమీపంలోనే రైల్వే స్టోర్సు కూడా ఉన్నది. రైల్వేలకు అవసరమైన సమస్త వస్తువులను ఇక్కడి నుండి రవాణా చేస్తారు.

1885 లో వర్క్‌షాపులో పాటే స్టోర్సు కూడా ఏర్పడినది. 60 ఎకరాలలో ఏర్పాటైన ఈ స్టోర్సులో ఒకటిన్నర కోట్ల రూపాయల వస్తువులు ఎప్పుడూ నిలవ ఉంటాయి.

స్టోర్సులో వివిధ రకాలకు చెందిన 11 వేల వస్తువులు ఉన్నాయి.

ఈ స్టోర్సు సరకులను కొనడమే గాక అమ్ముతుంటుంది కూడా. పాతవ్యాగన్లు పనికిరాని సామగ్రులనుయేటా సుమారు 20 లక్షలకు అమ్మి వేస్తుంటారు.

దక్షిణ మధ్య రైల్వేలో ఈ స్టోర్సు యేటా ఒక లక్ష చీపుర్లు (అరకిలో) సరఫరా చేస్తుంది. 240 టన్నుల కాటన్ వేస్టును వాడుతుంది. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

ఈ స్టోర్సు కొనుగోలు చేసే వస్తువులలో కొన్ని విజయనగరం (విశాఖపట్టణం) నుండి కూడా వస్తుంటాయి. ఇలా మరమ్మతుల విభాగాలు, ఇతర హంగులతో హుబ్లి వర్క్‌షాపు దక్షిణ మధ్య రైల్వే వాడీను డలానికి కేంద్రంగా పని చేస్తున్నది.

చలిగొన్న గాలి బంధం

(శివ పేజి తరువాయి)

తెలుసు ఇప్పుడు తప్పుదోవలపడితే జీవితం పతనమవుతుందని!" అంది ప్రభ అతనివైపు చూస్తూ.

"కానీ ప్రభా! ఆ బాల్ రాజ్ గురించి నీకు పూర్తిగా తెలియదనుకుంటా; అతను మోసకాడు, నీవంటి బాలామణి యువతుల్ని తనవైపు ఆకర్షించుకుని చివరకు వాళ్ళనం చేశాడు-అతనినిగురించి నేను చాలా వాకబు చేశాను; అతనికి యింతకు ముందే పెళ్ళయింది. అందుకొంటకేనికూ అతనికి సరిపోదు-మీ వంశ గౌరవానికి ఏ మాత్రం అప్రతిష్ట తెకు, అన్నాడు ఏదో పెద్దరికం తెచ్చిపెట్టుకుంటూ. ప్రభ పేళనగా ప్రకాష్‌వైపు చూస్తూ, "అసూయ మానవుల్ని చాలా హీనస్థితికి దింపుతుందట! ఏదో నువ్వు రాజ్ మీద నాకు లేనిగుమాటలు చెప్పినంతమాత్రంచేత, నేన తన్ని ద్వేషిస్తానని ఎట్లా అనుకున్నావు?. ప్రేమ గుడ్డిది ప్రకాష్! క్రైమికులు ఒకరికొకరు అందంగానే కనిపిస్తారు. ఒకరి ప్రవర్తన మరొకరికి యిష్టమైయుటుంది నిజమైన ప్రేమికుల్ని ఏళ్ళ క్రీ విడదీయలేదు ప్రకాష్! అందుకనేనా విషయంలో పాపం నువ్వేమీ గాబరాపడవలసిన అవసరంలేదు," అంది తనభాతుర్యాన్నంతా మాటల్లో నివ్వక్త పరుస్తూ. ప్రకాష్ యిక అక్కడ కూర్చోలేకపోయాడు, వెంటనే లేచినిలబడి." ప్రభా! నీ కళ్ళముందు కొన్ని తరలు అడ్డువచ్చాయి; నీ తప్పును నీవు ఎప్పటికైనా తెల్సుకుంటావ్...నే నున్ని చిన్నప్పటినుంచీ ప్రేమిస్తూనే వున్నా, కానీ నువ్వు యీవిధంగా మారతావని అనుకోలేదు అన్నడూ; మీవాన్ని నీకు యిచ్చిన స్వాతంత్ర్యాన్ని యీ విధంగా పుపయోగించుకుంటాననికూడా వూహించలేదుసుమా!...మళ్ళీ మరొ సారి సమగ్రంగా పునరాలోచించుకో ఒక నిర్ణయానికి వచ్చేముందు-నీ భావి జీవితపుపగ్గాలు క్యాంటీన్‌లో నే చేతుల్లోనే వున్నాయి-ఎదారిని నడిపిస్తావో దీర్ఘంగా ఆలోచించుకో-ఇక నేను చెప్పవలసింది ఏమీ లేదు, అవసరంకూడావుండదు." అనిబయటికి వచ్చేశాడు ప్రకాష్.

పరధ్యానంగా ఇంటికి చేరిన కొడుకునిచూచి, ఏరా! ఎక్కడికి వెళ్లావ్, యిప్పుడే వస్తానని వెళ్లివిగా! అని అడిగింది ప్రకాష్ తల్లి రమణమ్మ; ప్రకాష్ తాను మామయ్యగారింటికి వెళ్లడం-అక్కడ జరిగిన అన్ని విషయాలు వివరంగా తల్లితో చెప్పగా, అంతానిని తన కొడుకుకు జరిగిన అవమానానికి బాధపడింది...ఇక తన స్నేహితులముందు ఎట్లా తలఎత్తుకునితిరుగుతాడు-అయినా వాడి మనస్సుకేమి శాంతి వుంటుంది. అట్లా ఆలోచించే వుదయానికల్లా ఒక నిర్ణయానికివచ్చి మద్రాస్ ప్రయాణానికి తయారయింది; ప్రకాష్ కూడా తల్లితోవెళ్లే సంకల్పంతో తన బి. ఇ. సెకండియర్ ప్యాసయిన సర్టిఫికెట్ తోనవో ప్రయాణ సన్నాహం పూర్తిచేసుకుని, చౌదరి మామయ్యకూ ప్రభకూ వుత్తరాలు వ్రాయాలని మొదలు పెట్టాడు;

డియర్ ప్రభా!

నేను యీ హైదరాబాద్ విడిచి మద్రాస్ వెళ్తున్నా-మళ్ళీ యిక్కడికి వచ్చే అవసరం వుందదేమో! అక్కడే ఏదైనా కంపెనీలో చేర్లు కొనుక్కుని అక్కడే స్థిరపడి పోదల్చుకున్నా; నాకు నీమీద ఏమాత్రం కోపంలేదు—నీచేష్టల వల్ల నాకు కోపానికి బదులు అమితజాలి కల్గుతోంది ... రక్తసంబంధపు మమతలు ఎలా పోతాయి — కానీ యిప్పటివరకూ నువ్వు చేసిన పనులలో నాకు యిష్టంలేనివి చాలా తక్కువ... అందులో నువ్వు నీతర్తిగా ఎంచుకున్న అతని విషయం ఒకటి ... నామీద నీకు యింత శౌర్యం ఎందుకు ప్రభా? నీకు యిష్టం లేకపోయినా నిన్ను బలవంతంగా వివాహం చేసుకుంటాననుకున్నావేమో!...నీ పెళ్ళికి రాలేవేమో!!— కలకాలం సుమంగళిగా వర్ధిల్లాలనికృతజ్ఞతగా మాత్రం నీవింత లేదు,— సరేలే, నీసుఖమే నేను కోరేది ... మళ్ళీ మళ్ళీ చెప్తున్నా నీమీద నాకు ఏ విధమైన కోపమూలేదు.

ఇట్లు,
ప్రకాష్

వ్రాసిన వుత్తరాన్ని మరో మారు చదువుకుని పోస్ట్ చేయటానికి పంపించి వేశాడు.

ప్రకాష్ మద్రాస్ చేరుకున్నతర్వాత ఒక కంపెనీలో చేర్లుకొని, ఆ కంపెనీలోనే జనరల్ మేనేజర్ గా పని చేయ ప్రారంభించాడు; నిదానంగా కొద్ది కాలంలోనే తన చేర్లపై వచ్చిన లాభాలకు మరికొంత కలిపి, పూర్తి ఆ కంపెనీనే తన స్వంతం చేసుకుని ప్రశాంతంగా కాలం వెళ్ళబుచ్చుతున్నాడు. ఆ తరువాత వరుసగా మూడు వసంతాలు దొర్లి పోయాయ్.

* * *

గతం అంతా కళ్ళముందు కన్పించేటప్పటికి. అప్పుడప్పుడే మరుపుకు వస్తున్న గతంలోని స్మృతులన్నీ జ్ఞాపకం రావడంతో హృదయం బరువెక్కి పోయింది. భారంగాలేచి బయటికి వచ్చి తిన్నగా కారు దగ్గరికి పోయి యింటికి బయలు దేరాడు.

సాయంత్రం ఎప్పుడో వచ్చేశాడుకు యింత త్వరగా రావడం చూచి ఆశ్చర్య పోయింది; ఇంటికి వచ్చిన కొడుకు కుర్చీలో కూర్చుంటూ, "అమ్మా! చౌదరి మామయ్య వుత్తరం వ్రాశాడే, రేపు పొద్దున తమా ప్రభ వస్తారుట! ప్రభ యిప్పుడు చాలా మారిపోయిందిట!!" అంటూ చెప్పాడు. రమణమ్మ చాలా సంతోషపడింది తన తమ్ముణ్ణి యింత కాలం తరువాత చూడ బోతున్నాను కదా అని, ఆమె గబగబ వంట ఇంట్లోకి వెళ్ళి వంట వానితో మరురోజు ఏమేమి తయారు చేయాలో చెప్పి వాడా విడిపడుతోంది. ప్రకాష్ నవ్వుతూ, "అమ్మా! రేపు మామయ్యను కలుసుకోమంటావా వద్దా? అన్నాడు.

"అట్లా అంటావేమిరా! ఏదోమాటా మాటా అనుకున్నంత మాత్రాన రక్త సంబంధాన్ని త్రెంచుకుంటా ముటరా?

(మిగతా రేవ పేజీలో)

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో మహిళలు

ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది లోధ్ర

66 సంవత్సరములు పైగా ప్రసిద్ధినొందినది

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఎజన్సీస్)
విజయవాడ-సికింద్రాబాదు-మధురై-బరహంపురం-బెంగుళూరు

దక్షిణ మధ్య రైల్వే

దిగువ తెల్పిన పనులకు 25-5-68 మధ్యాహ్నం 13-00 గంటల వరకు సీల్డు టెండర్లు దిగువ తెల్పిన వారికి అందచేయవలెను.

వ.నం.	పని వివరం	పనియొక్క అంచనా ఖరీదు	ధరావతు
1.	కాజీపేట:- 16 యూనిట్ల టెపే I క్వార్టర్ల నిర్మాణము.	రు. 78,750/-	రు. 1,969/-
2.	జమ్మికుంట నుండి బిమగిర్ షరీఫ్ కిలోమీటర్లు 331 నుండి 324.68 వరకు టెలిగ్రాఫ్ స్థంభాల మధ్య 61 O.M.S (2/54సిఎఫ్‌టి) వద్ద రైల్వే లైను ప్రక్కన 2" గేజు కంకర రాయి సరఫరా చేసి కుప్ప వేయుట. రేటు పద్ధతులలో.	4,248 M3 లేదా 1,50,000 సి.ఎఫ్.టి.	రు. 1,490/-
3.	బిమగిర్ షరీఫ్ నుండి మన్నేర్ బ్రిడ్జి వెం. 66 కిలోమీటర్లు 324.68 నుండి 319.5ల మధ్యన 113.58 M3 (4000 సిఎఫ్‌టి) టెలిగ్రాఫ్ స్థంభాల మధ్యన రైల్వేలైను ప్రక్కన 2" గేజుగు కంకర రాయి సరఫరా చేసి కుప్ప వేయుట (రేటు పద్ధతిలో).	6,117 M3 లేదా 2,16,000 సి.ఎఫ్.టి.	రు. 2,160/-

గమనిక:- ప్రతి పనికి విడి టెండరు పంపవలెను. టెండర్ల వెంట కోరబడిన ధరావతు పూర్తి పైకం పంపనియెడల టెండర్లు పూర్తిగా నిరాకరించబడును.

ఇతర వివరాలు, టెండర్ ఫారాలు ఖరీదు రు. 2/-(రెండు రూపాయలు మాత్రం తెల్లించి 24-5-68 వరకు వ్యయంగా దిగువ వారి నుండి పొందవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్ (వనులు)
సికిందరాబాద్.

దక్షిణమధ్య రైల్వే-టెండర్ నోటీస్

1-7-1968 నుండి 30-6-1969 వరకు మరియు మరో విధంగా (6) 1-7-68 నుండి 30-6-1970 వరకు వార్షిక టెక్నికల్ కంట్రాక్టుకు 5-6-1968 బుధవారం మధ్యాహ్నం 13-00 గంటల వరకు వర్సంటేజి పద్ధతులపై దిగువ తెల్పిన వారు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

(ఎ) రిపేర్లు, నిర్వహణ, కొత్త పనుల ఖరీదు రు. 50,000/-ల వరకు

(బి) దిగువ తెల్పిన శాఖలకు వస్తువుల సరఫరా.

నెం.	జోనల్ ప్రాంతం	పనులకు: అంచనా విలువ	సెక్యూరిటీ డిపాజిట్	ధరావతు పైకం	సరఫరాకు: తెల్లించవలసిన మొత్తం ధరావతు పైకం	అంచనా విలువ	సెక్యూరిటీ డిపాజిట్	ధరావతు పైకం	తెల్లించవలసిన మొత్తం ధరావతు
	బ్రాడ్ గేజ్								
1.	లాలాగూడ నుండి కాచిగూడ సికిందరాబాద్ (బిల్డింగులు) మినహా యించుకొని	6,00,000	2,400	9,600	12,000	1,00,000	500	2,000	2,500
2.	సికిందరాబాద్ నుండి హైదరాబాద్ బ్రాడ్ గేజ్	4,00,000	2,000	8,000	10,000	50,000	250	1,000	1,250
3.	సికిందరాబాద్ నుండి విశాఖపట్నం సికిందరాబాదు. హైదరాబాద్ మధ్య వున్న బిల్డింగులు మరియు విశాఖపట్నం మినహాయించుకొని	1,50,000	750	3,000	3,750	25,000	125	500	625
4.	విశాఖపట్నం నుండి భీమ్లీ, విశాఖపట్నం మినహాయించుకొని, భీమ్లీ కలుపుకొని.	1,50,000	750	3,000	3,750	25,000	125	500	625
5.	భీమ్లీ నుండి పర్లివైద్యనాథ్ భీమ్లీ మినహాయించుకొని, పర్లివైద్యనాథ్ కలుపుకొని.	2,00,000	1,000	4,000	5,000	25,000	125	500	625
6.	సికిందరాబాద్ నుండి కాజీపేట, సికిందరాబాద్, లాలాగూడల మధ్య వున్న బిల్డింగులు మినహాయించుకొని కాజీపేట కలుపుకొని.	1,50,000	750	3,000	3,750	30,000	150	600	750
7.	కాజీపేటనుండి బెల్లంపల్లి కాజీపేట మినహాయించుకొని బెల్లంపల్లి కలుపుకొని.	1,50,000	750	3,000	3,750	20,000	100	400	500
8.	బెల్లంపల్లినుండి బల్హార్షా బెల్లంపల్లి, బల్హార్షా మినహాయించుకొని.	1,20,000	600	2,400	3,000	30,000	150	600	750
9.	కాజీపేటనుండి దోర్నకల్ కాజీపేట, దోర్నకల్ మినహాయించుకొని.	1,20,000	600	2,400	3,000	30,000	150	600	750
10.	దోర్నకల్ నుండి విజయవాడ దోర్నకల్ కలుపుకొని, విజయవాడ మినహాయించుకొని.	1,50,000	750	3,000	3,750	30,000	150	600	750
	మీటర్ గేజ్						

చిత్రభూమి

ప్రభుత్వజాప్యంవల్ల చిత్రపురి అభివృద్ధికి అవరోధాలు

—రామారావు విచారం

బ్రహ్మానంద చిత్రపురి అనుకొన్న ప్రకారం శీఘ్రగతిని అభివృద్ధి చెందక పోవడం, తాము నిర్మిస్తున్న స్టూడియో నిర్మాణం పనికూడా ఆశించిన విధంగా జరగకపోవడంపట్ల ఎన్. టి. రామారావు విచారాన్ని ప్రకటించారు.

"వరకట్నం" చిత్రాన్ని హైదరాబాద్ లో తమ స్వంత స్టూడియోలో నిర్మించాలని సంకల్పించామని, అలాగే అందరికీ చెబుతూ వచ్చామని ఆరునెలల పాటు చిత్రాన్ని హాయిగా చేసుకున్నామని ఆయన వివరించారు. యేటా ఒక చిత్రం నిర్మించి విడుదలచేయడం మా ఆచారం. స్వంత స్టూడియో పూర్తిచేసి చిత్రం నిర్మిద్దామనుకున్న కారణాన 1968 లో మా చిత్రం లేకుండా పోయింది. వరకట్నం 1969 లో కాని విడుదలకు సిద్ధం కాదన్నారు.

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి సహాయం చేస్తామని ప్రభుత్వం ప్రోత్సాహమిస్తూ వచ్చినది. ప్రైవేట్ వ్యక్తులు స్టూడియోలు నిర్మించడం కంటె ప్రభుత్వమే స్టూడియో నిర్మించి నిర్వాహకుడు అద్దెకు ఇస్తే బాగుంటుందని మేము భావించాము. అదే సలహా ప్రభుత్వానికి కూడా ఇచ్చాము. ఒరిస్సా ప్రభుత్వం ప్రభుత్వ రంగంలోనే అన్ని హంగులూకల ఒక స్టూడియో నిర్మించినది. స్టూడియోల నిర్మాణానికి అవసరమయ్యే పరికరాల కోసం విదేశమారక ద్రవ్యం అవసరం. ప్రభుత్వ స్థాయిలో అయితే అన్ని పనులు చకచక సాగిపోతాయని ఆ సలహా ఇచ్చాము. మేము అన్ని విధాల సహాయం చేస్తాము మీరు స్టూడియో నిర్మించండి అన్నారు. ఎల్. వి. ప్రసాద్ గారు, నేను ముందుకు వచ్చాము. చిత్రపురిలో సభ జరిపి గవర్నర్ చేత శంకుస్థాపన చేయించారు.

ఉత్సాహం ఉన్నందున, చేపట్టినపని త్వరగా పూర్తిచేయాలన్న ఆతృతతో వెంటనే నిర్మాణం ప్రారంభించి నాలుగు లక్షలవరకు వ్యయపరచి స్టూడియో నక్షత్రాన్ని నిలబెట్టాము, ఇతర భవనాల నిర్మాణం ప్రారంభించాము. దేశంలో లభించే పరికరాలను కొన్నాము. కాని ప్రభుత్వంనుండి ఆశించిన సహాయం లభించడం లేదనడానికి విచారిస్తున్నామని ఆయన చెప్పారు.

అటవీశాఖకు చెందిన ఆ భూమిని జన సంబంధశాఖ స్టూడియోల నిర్మాణం నిమిత్తం కేటాయించినదని. కజ్జా ఇవ్వడంతప్పితే చట్టరీత్యా ఆ భూములను దఖలు పరచడం జరగలేదని, అందుచేత తాము సాగిస్తున్న నిర్మాణాలు "అక్రమమైన"పని పంచాయతిసమితి వారు ఆక్షేపణలెబుతున్నారని అందుచేత నిర్మాణంపని నిలిపివేయవలసి వచ్చినదని అన్నారు గవర్నర్, ముఖ్యమంత్రిఅంశా వచ్చినసభలో వాటినిలప్పగించడం జరిగిన దని అందరికీ తెలుసు. అయినప్పటికి అధికారపత్రాలు లేనందున సాంకేతికమైన ఈ అభ్యంతరాలు వస్తున్నాయి.

అలాగే విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలోకూడా 25వేల రూపాయల ధరావత్తు కోరుతున్నారని టెలిఫోన్ కావాలంటే దానికి పెద్దమొత్తం ధరావత్తు కోరుతున్నారని చెప్పారు. అంత పెద్దమొత్తాలు ధరావతులక్రింద కట్టవలసివస్తే ఇక ప్రభుత్వంచేసిన సహాయమేమిటి? అని ప్రశ్నించారు.

నగరంలో తాము నిర్మిస్తున్న 70 ఎం. ఎం. థియేటర్ నిర్మాణం పూర్తి అయి తుదిమెరుగులు దిద్దుతున్నస్థితిలో ఉన్నది. రెండవ థియేటర్ నిర్మాణం జరుగుతున్నది. మరోవంక చిత్రనిర్మాణం, ఈపథకాలన్నీపక్కాలంలోసాగాలి, కాని ఆశించిన సహాయం సమయానికి అందక కార్యక్రమం వెనుకబడుతున్నదని అన్నారు. అందుకే ఇలా ఆగడంలో అర్థంలేదని తమ చిత్రాన్ని మద్రాసులో ప్రారంభించామనిఅన్నారు

"చిత్రం ప్రారంభించారా అని మీరడిగితే అక్కడ ప్రారంభించామని చెప్పడానికి బాధగా ఉన్నద"ని ఆయన అన్నారు.

ఈ విషయాలన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామని శ్రీ రామారావు చెప్పారు.

* * *

సుజాతవారి చిత్రం ఏడురీళ్ళు సిద్ధ

సుజాత ఫిల్మ్స్‌వారి తొలి చిత్రం ఏడురీళ్ళు సిద్ధమైనవి. సాహసభరితమైన సన్నివేశాలతోకూడిన ఈ చిత్రాన్ని వి. రామచంద్రరావు దర్శకులు విజయా వాహిని స్టూడియోలో ఇటీవలన బృహత్తరమైన సెట్టులోవిచిత్రవ్యక్తి ముందిరం దృశ్యాలను చిత్రీకరించారు కృష్ణ. శాంతారావు, చంద్రమోహన్, మరికొందరు నటీనటులు పాల్గొన్నారు ఆ పాటల రికార్డింగ్ ముగిసింది ఈ సస్పెన్స్ చిత్రానికి అనుగుణంగా కోదండపాణి సంగీతం సమకూర్చారు. పాటలు ఆరుద్ర, నారాయణరెడ్డి దాశరథి కొసరాజు వ్రాశారు చెప్పారు.

ఎన్. టి. రామారావుకు "కనకాభిషేకం" చేయడానికి సన్నాహాలు

సుప్రసిద్ధ నటుడు దాత "పద్మశ్రీ" అవార్డు గ్రహీత అయిన ఎన్. టి. రామారావుకు నగరంలో "కనకాభిషేకం" చేయడానికి ఒక సంఘం ఏర్పడినది

ఈ సన్మాన సభకు కేంద్ర, రాష్ట్ర, హాయికులను, ఉత్తరాది, దక్షిణాది సినీ నటులను ఆహ్వానించాలనినిర్ణయించారు

ఈ సందర్భంలో ఒక సోవనీరు ప్రచురించాలని "శారదమాల" అనే పేరుతో ఎన్. టి. రామారావు నటించిన చిత్రాలలోని ముఖ్యమన్న వేళాలతోఒకచిత్రాన్ని విడుదలచేయాలనికూడా ఈ సంఘం వారు సంకల్పించారు.

"కనకాభిషేకం" గురించి చిత్రం తీయాలని, ప్రచారాంధ్ర సంక్షేమ సంఘం స్థాపించాలనికూడా యోచిస్తున్నారు.

"సుడిగుండాలు" జూన్ 14వ తేదీన విడుదల

చక్రవర్తి చిత్రవారి అవార్డు పొందిన చిత్రం "సుడిగుండాలు" జూన్ 14వ తేదీ నాడురాష్ట్రమంతటావిడుదలఅవుతుంది.

యవ్వన ప్రాదుర్భావ దశల్లో ఉన్న బాలబాలికలలో అశాంతికి కారణాలను చిత్రస్తున్న ఆ చిత్రాన్ని స్కూళ్లు, కాలేజీలు వేసవి సెలవులతర్వాత పునఃప్రారంభమైన సమయంలో విడుదల చేయాలని నిర్మాతలు సంకల్పించారు.

అక్కినేని నాగేశ్వరరావు రామ్మోహన్, మాస్టర్ రాజా కృష్ణ రాజు ప్రసన్న కుమారి, వెంకటేశ్వరరావు సుకన్య. సంధ్యారాణి తదితరులు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు, సంగీత దర్శకుడు కె. వి. మహదేవన్.

దిల్‌రుబా త్వరలో నగరంలో విడుదల

ఫెస్టివల్ ఫిల్మ్స్ "దిల్‌రుబా" త్వరలో జంటనగరాలలో విడుదల కానున్నది.

కుమ్‌కుమ్, శ్యామ్‌కుమార్, మదన్ పురి, రాణి, మధుమతి, హెలన్, అజిత్ నటించిన ఈచిత్రానికి మహమ్మద్ హుసేన్ దర్శకత్వం వహించారు. ఉషా ఖన్నా సంగీత దర్శకత్వం వహించారు.

"దిల్‌రుబాలో" అజిత్

చలనచిత్రాలకు కేంద్రం ఇస్తున్న కొత్త అవార్డులు

కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా చలనచిత్రాలకు ఇచ్చే అవార్డులలో ఈసారి కొన్ని కొత్తవాటిని ఇస్తారు.

ప్రాంతీయ భాషలలో ఉత్తమమైనవిగా నిర్ణయింపబడిన రెండు చిత్రాలకు నగదు బహుమతులు ఇస్తారు.

ఉత్తమ ఛాయాగ్రహణ దర్శకత్వానికి రెండు అంటే రంగుల చిత్రాల వర్గంలో ఒకదానికి, నెలుపు నలుపు వానిలో మరోదానికి బహుమానాలు ఇస్తారు.

వర్తమాన సమస్యలను చిత్రీకరించిన చిత్రాలవర్గంలో ఒకదానికి వాణిజ్యాభివృద్ధిని ప్రోత్సహించే చిత్రాలవర్గాలలో ఒకదానికి, బొమ్మలసహాయంతో నిర్మించిన చిత్రాల వర్గంలో ఒకదానికి కూడా అవార్డులు ఇస్తారు.

ఉత్తమ నటునికి, నటికి, ఉత్తమ దర్శకులకు ఛాయాగ్రాహకులకు ఉత్తమ సంగీత దర్శకునికి ఉత్తమ నేపథ్య గాయకులకు ఇస్తారు.

ఉదయశ్రీ 'అమాయకుడు'లో సంగీతం ప్రత్యేకాకర్షణ

"అసాడి" చిత్రకథ ఆధారంగా హైదరాబాద్‌కు చెందిన శ్రీ ఉదయశ్రీ పిక్చర్స్ నిర్మించిన "అమాయకుడు" బ్రతుకు పేర్చినతనం. లౌక్యం అన్న మారు పేరులతో చలామణి అయ్యే మోసం, టక్కరితనం తెలియని అమాయకుని గాథ.

కాళ్ళకి గేటట్టు తిరిగితే ఉద్యోగం దొరకకున్నా, దొరికిన ఉద్యోగం మరుక్షణంలో ఊడినా, ప్రేమించిన అమ్మాయి అబద్ధమాడి బాధపెట్టినా, చేయనినేరం మెడకు చుట్టుకున్నా ఆ అమాయకత్వమే చివరికి ఆయనను రక్షిస్తుంది. ప్రియురాలితో తోడిస్తుంది.

మూల చిత్రకథను దెబ్బతీయకుండా మన వాతావరణానికి అవసరమైన ఒకటి రెండు మార్పులుచేసి చిత్రాన్ని లోపరహితంగా సిద్ధపరచారు. దర్శకుడు అడ్డాల నారాయణరావు రావూరి సత్యనారాయణ వ్రాసిన సంభాషణలు, ఎం. కె. రాజు ఛాయాగ్రహణం, శ్రీ రాములు కూర్పుచక్కగాఉండి చిత్రానికి నిండుదనాన్ని ఇచ్చాయి. కాని హైదరాబాద్ వాస్తవ్యుడు లిశంకర్ సంగీతం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ అనిచెప్పాలి. ఈచిత్రంలోఉన్న పాటలు బదుకూడా బాగున్నాయి. "మనిషె తేమనసుంటే"అన్నశ్రీశ్రీ పాటలో సాహిత్యానికి తగినవిధంగా 52 వాద్యాలతో శంకర్ సంగీతాన్ని సమకూర్చారు, అలాగే నారాయణరెడ్డివ్రాసిన "పోలేవుసీవు—రాలేను నేను" అన్నపాట, ఇదికలయనుకోనా నిజమనుకోనా" అన్న పాటల బాణీలు చక్కగా ఉన్నాయి. వేణుగోపాల్ రచించిన "పట్నంలో శాలిబండ" అన్నపాట ఈపాటికే బహుళ జనాదరణ పొందినది. ఈ పాట చిత్రీకరణలో మరింత శ్రద్ధ వహించిఉన్నట్టయితే ఇది చిత్రానికి ప్రధానాకర్షణ అయిఉండేది.

నటీనటులలో అమాయకుడు రాజు పాత్రకృష్ణకు సరిపోయింది. రాజు అమాయకత్వంచేత ఆకర్షితురాలైన రాణిగా జమున హుషారుగా నటించి కొన్ని సన్నివేశాలలో అందాలొలికించినది. రాణి బాబాయిగా గుమ్మడి, బాబాయి గుమాస్తాగా రేలంగి, ఇతర పాత్రల్లో అల్లు రామలింగయ్య. ముక్కామల విజయ లలిత పాత్రోచితంగా నటించారు. అమాయకుడిపైన అపారమైన అనురాగం ఉండి బయటపడకుండా ఆయనకు తోడ్పడుతూ వచ్చిన మేరియమ్మగా జి. వరలక్ష్మి ఆశించినంతభాగా అగుపించదు. పోతే ఈచిత్రంలో క్రిస్టియన్ పాత్రధారుడు ఏసా సుబ్బారావును లాయర్ పాత్రలో పరిచయం చేశారు. ఎం. శంకరయ్య, వెంకటనరవయ్య నిర్మించిన ఈ చిత్ర జనాదరణ పొందుతుందనడంలో అనుమానం లేదు.

ఎన్.ఏ.టి "వరకట్నం" షూటింగ్ ప్రారంభం

రామకృష్ణా, ఎన్.ఏ.టి. కంబైన్స్ కొత్త సాంఘిక చిత్రం "వరకట్నం" షూటింగ్ ఈనెల 18వతేదీనుండి ప్రారంభమైనది. ఈనెల 4వ తేదీనాడు చిత్రానికి ముహూర్తం చేశారు.

ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే రచన దర్శకత్వ బాధ్యతలు ఎన్.టి. రామారావు స్వయంగావహిస్తున్నారు. చిత్రములో ముఖ్యభూమికకూడా నిర్వహిస్తున్నారు. నిత్యనారాయణ, రాజబాబు ప్రభాకరరెడ్డి, నాగభూషణం, రేలంగి, పద్మనాభం, అల్లురామలింగయ్య, సావిత్రి, కృష్ణకుమారి మొదలగువారు ఇతర నటీనటులు.

టి.వి. రాజు సంగీతదర్శకుడుచిత్రంలో మొత్తంపదిపాటలుఉంటాయి. అందులో ఆరుపాటలు ఇదివరకే రికార్డు అయినాయి.

రవికాంత్ నగాయిచ్ ఛాయాగ్రహణ దర్శకత్వం వహిస్తారు.

హనీస్టూడియోలో చిత్రం తొలిరోజు షూటింగ్‌కు పరిశ్రమలోని ప్రముఖులు పలువురు హాజరైనారు.

* * *

చిత్ర దర్శకుడుగా భావనారాయణ

అనేక విజయవంతమైన చిత్రాల నిర్మాణంతో సంబంధం కలిగి, తెలుగు సినిమా రంగానికి పలువురు సాంకేతిక నిపుణులను అందజేసిన ఎన్. భావనారాయణ గారి ఆర్ట్ వారి కొత్త చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు.

కాంతారావు, రాజశ్రీ ముఖ్య పాత్రలు ధరించే ఆ చిత్రం షూటింగ్ మద్రాసులోని గోల్డెన్ స్టూడియోలో కొనసాగుతున్నది.

ఈ చిత్రానికి ఒక కొత్త సంగీత దర్శకుడిని పరిచయం శేయబోతున్నారు. ఆయన అప్పల రాజు.

"ముసలి మొగుడునని కోపమా" అన్న హాస్య గీతాన్ని వి.బి. శ్రీనివాస్ పాడగా ఇటీవల రికార్డు చేశారు. జాలరది ఆ పాట వ్రాశారు. జాలరది హాస్యగీతం వ్రాయడం ఇదే మొదటి సారి.

* * *

జర్మన్ చలనచిత్ర ప్రదర్శనలు

గత నవంబర్‌లో రిమోడిలనిలో నిర్వహించబడిన జర్మన్ చలనచిత్ర సప్తాహం విజయవంతంగావటంతో దక్షిణ అమెరికా దేశాల రాజధాని నగరాలన్నిటిలోనూ జర్మన్ చలన చిత్రోత్సవాల్ని నిర్వహింపటానికి పన్నాహాలు జరుగుతున్నాయి. ఈ దిశోత్సవాల్లో "నవ జర్మన్ ఫిల్మ్"కు మూలకారకుడైన యువజర్మన్ దర్శకులు అలెగ్జాండర్ క్లుగే, వాల్కర్ షోల్టాఫ్, జోవ్స్ సాఫ్ తదితరులు నిర్మించిన చిత్రాలు ప్రదర్శించబడుతాయి.

జర్మన్ చలన చిత్రాల ఎగుమతులకు అధికంగా ప్రోత్సాహంలభిస్తున్నదేశాల్లో దక్షిణ అమెరికా దేశాల తర్వాత ఇజ్రాయిల్ ప్రముఖస్థానం వహిస్తుంది. కమ్యూనిస్ట్ కూటమికి చెందిన దేశాల్లో ప్రప్రథమంగా చలనచిత్ర సప్తాహం జెకోస్లవేకియాలో నిర్వహించబడింది ఈ ఉత్సవాన్ని నిర్వహించటంలో ప్రముఖపాత్ర వహించిన ప్రేగ్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్, ఉత్సవం విజయవంతమవటంతో, జర్మన్‌లతో కలిసి సమష్టిగా కొన్ని చిత్రాల్ని నిర్మించాలని అభిలషిస్తున్నది.

సినిమా డైరి

బసంత్	—	మంచికుటుంబం
రాజేశ్వర్	—	అమాయకుడు
అలంకార్	—	నసీయత్
సాగర్	—	అమాయకుడు
ప్రభాత్	—	గోవుల గోవన్న
దీపక్	—	రాము
చిత్రాంజలి	—	గోవుల గోవన్న
అంజలి	—	భలే కోడళ్లు
అశోక్	—	
కమల్	—	గుమ్‌హామ్ రాము
ప్యారడైజ్	—	మూగజీవులు
రాయల్	—	మూగజీవులు
నటరాజ్	—	కాసనోవా 70
జమరుద్	—	పత్థర్ కేసనమ్
మినర్వా	—	సరస్వతీ శపథం
కల్పన	—	బాక్ ఎక్ రాక్ కి
ప్యాలెస్	—	దో కలియాఁ
అజంతా	—	దో కలియాఁ
దిల్వాడ్	—	పత్థర్ కేసనమ్
నవరంగ్	—	దీదార్
మనోహర్	—	మేడ్ ఇన్ పారిస్
ప్లాజా	—	రోసీ
టివోలి	—	మారస్ 7
లైట్ హౌస్	—	ఎల్ డోరాడో.
రహత్	—	
ఎంపిరీ	—	బెర్లిన్ అపాయింట్ మెంట్ ఫర్ స్పైస్
లిబర్టీ	—	ది కిల్లింగ్ బాటక్
క్రిమ్‌ల్యాండ్	—	అవర్ మ్యాన్ ఇన్ జమైకా

(4వ పేజీ తరువాయి)

నేనుకూడా వస్తా. ఇద్దరం వెళ్ళాం పరోడ్రోముకు" అంది.

మర్నాడు వుదయం పది గంటలవుతోంది...

మద్రాసీ మీనం బాకం ఏరోడ్రోము పెళ్ళి పందిరిలా కళకళలాడుతోంది—రంగు రంగుల బట్టలు వేసుకున్న చిత్రవిచిత్రమైన మనుష్యులతో మహానందగా వుంది— ఇంతలో పది నిముషాల్లో హైదరాబాద్ నుండి విమానం వస్తోందని ఎనౌన్సుమెంట్ విని రమణమ్మ ముఖంలో ఒక విధమైన శాంతి కిరణాలు మెరిసినయ్ ... విమానం వచ్చి ఆగింది; అందులోనుండి చౌదరి దిగిరాగానే ప్రకాష్‌ని కౌగిలి చుకున్నాడు; ఆయన కళ్ళలోనుండి రెండు నీటి చుక్కలు రాలడం గమనించాడు ప్రకాష్ — ఆనీటి బిందువులు చూడగానే, అంతకు పూర్వం ఆయనపై వున్న అసహ్యం పోయి ఆస్థానం జాలితో నిండిపోయిది—పాపం! యీయన మాత్రం ఏమి చేస్తాడు? ప్రభమీద వున్న ఆయన వాత్సల్యం అటువంటిది. ఆమెను ఏవిధంగానూ శాసించలేదు— అదే ఆయనలో వున్న బలహీనత. ఆ బలహీనతే ఆమె జీవితాన్ని శారుమారు చేసింది. చౌదరి తర్వాత అక్కదగ్గరకు పోయి ఆమె రెండు చేతులూ పట్టుకుని, "అక్కా" అంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు. చెట్టంత మనిషి కళ్ళనీళ్ళు పెట్టుకునే టప్పటికి రమణమ్మకూడా తలించి పోయింది; మెల్లిగా అతన్ని శారుదగ్గరికి తీసుకుపోయింది— ప్రకాష్ యీ దృశ్యం చూస్తూకూడా, ప్రభ ఏదా అని జనంలోకి చూశాడు, లైట్ స్తంభానికి ఆనుకుని నిల్చున్న ప్రభను చూడగానే ఒక్కసారి జాలి పుట్టుకొచ్చింది; వెంటనే దగ్గరికి పోయి, "ఏమి ప్రభా! బాగున్నావా?" అని ప్రశ్నించాడు. ప్రభ మెల్లగా తలవూపి శారు దగ్గరికి నడిచింది... ప్రభలో ఏమంత మార్పు రాలేదు—కాని కొద్దిగా ముఖం పాలిపోయినట్లు కన్పిస్తోంది. అందరూ శారు దగ్గరకు చేరుకున్నారు; నౌకరు సామాను కస్టమ్స్ తనిఖీ అయిన తర్వాతి కారులో పెట్టాడు. అంతా కారులో కూర్చుని యింటికి బయలు దేరారు.

నాలుగు రోజులు యాంత్రికంగా గడిచిపోయాయి. ఈనాలుగు రోజులో ప్రభ తన నడవడిలో చాలా మారిందని గ్రహించాడు; ఒక రోజున చౌదరికి ఫ్యాక్టరిని చూపించడానికి తీసుకు వెళ్ళున్నప్పుడు ప్రభమకూడా రమ్మని చేతలనొప్పిగా వుందిరా నంది; ఆమెలో ఏదో వైరాగ్యం నిండి వుంది — వసపోసిన పిట్టలాగా రమణమ్మతో వాగే ప్రభ, చాలా కొద్దిగానే మాట్లాడుతోంది—తిరిగి సమయాల్లో ఏవో నవలలు ముందేసుకుని కూర్చునేది. ఒక రోజు ప్రకాష్ ఆఫీసుకు పోతూ, ప్రభా! ఫ్యాక్టరీ చూడడానికి వస్తావా? అన్నాడు. ఏమూడ్‌లో వుందో ఏమో వెంటనే సరే అంది; ఇద్దరూ కారులో ఫ్యాక్టరీని వచ్చారు — ఫ్యాక్టరిలోని అన్ని భాగాలను చూచింది; ప్రకాష్ ఒక్కొక్క యంత్రం యొక్క ప్రయోజనాలను చెప్పుతూ ఆమె వెంట నడుస్తున్నాడు—ప్రభ యేదోయంత్రం గురించి ప్రశ్నించేటప్పటికి ప్రకాష్ దానిపైన వున్న మూతను చూపి ఏదో చెప్పున్న సమయములో. ప్రభ చెయ్యిపైకి లేపి నప్పుడు ఆమె చేతికున్న రిస్ట్‌వాచ్ బెల్టు లూజ్‌గా వుందేమో వూడిక్రిందపడింది- ప్రభ వంగి దానిని తీసుకోబోవడమూ, తూలి పోయి తిరుగుతున్న చక్రం మీద పడి దొర్లి చిక్కుకోవడమూ ఒక్కసారే జరిగాయి; ఈదృశ్యం చూస్తూనే ప్రకాష్ ఎగిరి ప్రక్కనే వున్న మెయిన్ స్విచ్ ఆఫ్ చేశాడు ... చక్రం ఆగిపోయింది—ఫలితంగా ప్రభ శరీరమంతా రక్తమయమయి పోయింది—వెంటనే ప్రకాష్ రెండు చేతులతోనూ ప్రభను ఎత్తుకుని గబ గబ కారు దగ్గరికి పరుగెత్తి ఆమెను కారు వెనుక సీటులో పడుకోబెట్టి, వేగంగా జనరల్ ఆస్పత్రికి వెళ్ళి పోయాడు; ప్రకాష్‌ని చూస్తూనే స్నేహితుడైన ఒక డాక్టరు పరుగెత్తుకుని వచ్చాడు... స్ట్రెచర్ మీద ప్రభను పరుండబెట్టి లోనికి పరుగెత్తాడు ప్రకాష్ — డాక్టర్లంతా పరిచయస్తులవడంవల్ల ప్రభను ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకుని పోయి, ఆపరేషన్ పర్చాట్లు చేశారు...ఈవార్తను ఇంటికి తెలియ పర్చగానే చౌదరి, రమణమ్మ గాబరాపడుతూ ఆస్పత్రికి వచ్చారు; ప్రకాష్ పాలి పోయిన ముఖంతో దీనంగా కూర్చొవడం గమనించిన చౌదరి, డాక్టరును వుద్దేశించి "ప్రమాదం ఏమన్నా వుందా?" అని అడిగాడు.

"ప్రమాదం ఏమీ లేదు కాని, యీమె శరీరములోని రక్తం బాగా కారిపోయింది- ఆమె గ్రూప్ రక్తం స్టాక్ వుంది కాని, యిప్పుడే తీసిన రక్తమయినట్లయితే బాగా పని చేస్తుంది" అని చెప్పాడు. వెంటనేచౌదరి తన చేయిముందుకు జాపుతూతన రక్తం పరీక్ష చేయమన్నాడు; డాక్టరీ ఆయనను వేరే గదిలోనికి తీసుకుని వెళ్లి, రక్తం పరీక్ష చేసిన పిమ్మట, ఆమె గ్రూప్ ది కాదని చెప్పాడు; ప్రకాష్ కూడా తనరక్తాన్ని పరీక్షచేయించాడు. డాక్టర్ ముఖంలో శాంతి కనుపించింది ప్రకాష్ వైపు తిరిగి, మిస్టర్ ప్రకాష్! మీ రక్తం యీమె రక్తానికి సరిపోతుంది అన్నాడు-ప్రకాష్ రక్తాన్ని ఆమెకు అవసరమైనంత వరకు వేరే సీసాలోనికి పట్టేశారు. ప్రకాష్ అమితానందంగా మంచం మీద పడుకున్నాడు-ఇప్పుడు లావు చాలా వరకు తగ్గిపోయి సన్నగా కనిపిస్తూవుంది. అతనిని చూచే టప్పటికి చౌదరి కళ్లల్లో నుంచి బొటబొట నీళ్లు కారాయి—మనస్సులోనే ఆశించాడు "ప్రేమ జీవి! జీవితం సుఖంగా సాగిపోవాలి" అని.

* * *

మూడు రోజులయిన పిదప ప్రభనూ, ప్రకాష్‌నూ ఇంటికి తీసుకుని వచ్చారు. ప్రభకు ఆసాటనుండి స్పృహరాలేదు- ప్రకాష్ యిప్పుడిప్పుడే లేచి తిరుగుతున్నాడు; ప్రతినిత్యము ముగ్గురు డాక్టర్లు వచ్చి పోతున్నారు ... ప్రభ మైకంలో ఏదో కలవరిస్తూ యుంటోంది ఆమెకున్న బాధ ఏమిటో ప్రకాష్‌కి అర్థమయేదికాదు... ఒక్కొసారి రాత్రి పూట నిద్రలేచి "ప్రకాష్! ప్రకాష్!! ...నిన్ను మోసం చేయలేను ... నన్ను క్షమించుప్రకాష్...నీచేతుల్లో...మంగళ సూత్రం కావాలి..." అంటూ ఏదో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతూ వుండేది. రోజులు గడుస్తున్నకొద్దీ ప్రభక్రమంగా కోలుకుంటోంది.

కాలేజీలు తెరిచారు...

చౌదరి ప్రభను మద్రాసులోనే ఎమ్. ఎస్. సి. చదివిస్తానన్నాడు. ప్రకాష్ ఆమెకు సీట్ యిప్పించాడు—ప్రభను రోజూ కారులో తీసుకు వెళ్ళి కాలేజీలో దిగబెట్టేవాడు; హాస్టలు నుండి వచ్చింది లగాయతు ప్రభ తనకు దూర దూరంగా మసులుకోవడం గమనించాడు.

ఒకరోజు ప్రభ తనస్నేహితురాలంటూ సన్నగా, కాజగ్గా వున్న ఒక ఆమెను పరిచయం చేసింది ప్రకాష్‌కు— ఆమెకు ప్రతి నమస్కారంచేస్తూ పేరడిగాడు; ఉష అని చెప్పింది ఆమె కొద్ది సమయంలోనే ఆమె వుత్సాహంగానూ, కలుపు గోలుగానూ మాట్లాడసాగింది; కొంచెం సేపయిన తర్వాత ఉష నిష్ఠూరంగా ప్రకాష్‌తో. ఏమండీ! మీరు మీ ఫ్యాక్టరీని చూపించ దల్చుకోలేదా? అంటూ, అయినా మా కెందుకు చూపిస్తారు లెండి, మీ వ్యాపారస్థులంతా అంతేలే లాభ లేని పనుల జోక్యానికి పోరు, అది ప్రభాష్ ఒక్కసారి ఎలక్ట్రిక్ పాన్ తిన్నవానిలాగా, ఏరోరిక అయినా కోరండి కాని అది మాత్రం వద్దు సుమా! ప్రభకు ప్రమాదం జర్గిన స్పటినుండి,అది ఆడవాళ్ళకు నిషేధం... అంతగా ఫ్యాక్టరీ చూడాలని వుంటే దాని ఫొటోలు కొన్ని వున్నాయి. చూడండి!" అన్నాడు ఆఖరికి నవ్వుతూ, క్రమం తప్పకుండా రోజూ ఉష వస్తూ వుండేది; ప్రభ ఏదో పని కల్పించుకుని వాళ్ళిద్దర్నీ వంటరిగా వదలి బయటికి మాయమయ్యేది — ఒక్కొక్క పాటి ఉషను యింటికి రమ్మంటూ బలవంతపెట్టి పరిగ్గా ఆమె వచ్చే సమయానికి ఇంట్లోనుంచి ముఖం తప్పించేది—అటువంటి సమయాల్లో ప్రకాష్ స్వయంగా అతిథి మర్యాదలు చేసేవాడు; అలాటి సందర్భాల్లో యిక అక్కడిమంచి త్వరగా లేచేదికాదు ఉష—ప్రకాష్‌కు మొదట్లో కొంచెం విసుగు, అసహ్యం కలిగినా, రాను రాను ఆమెలోని ఏదో తెలియని ఆకర్షణకు లోనయి పోయేవాడు—ఇలా కొన్ని రోజులు గడిచిన తరువాత, ఉష అగుపించని రోజు ఏదో వెచ్చిగా మనస్సంతా పాడు చేసుకుచేవాడు.

(ఇంకా ఉంది)

బలిగొన్న గారాబం

పంజాబి యూనివర్సిటీ, పాటియాల కరెస్పాండెన్స్ కోర్సు

దిగువతెల్పిన పరీక్షలకు యీ సంవత్సరంనుండి పంజాబి యూనివర్సిటీవారు కరెస్పాండెన్స్‌కోర్సు ఏర్పాటు చేశారు.

1. పంజాబీలో ప్రాథమిక కోర్సు (పంజాబిప్రవేశిక (గ్యాని) — ఒక సంవత్సరం
2. పంజాబీలో ఆనర్స్ — ఒక సంవత్సరం
3. ప్రీ యూనివర్సిటీ — ఒక సంవత్సరం
4. బి. ఎ. — మూడుసంవత్సరాలు

కోర్సులన్నీ ఇండియాలో నివసించేవారికి, విదేశములవారికి గలవు, (అవసరమయ్యే యెడల కొన్నివర్గాల విషయంలో సిండికేటువారు నియమముల విధింపవచ్చును).

పంజాబి ప్రవేశికకు బోధభాషా, యూనివర్సిటీలలో లభించే సౌకర్యాలనుబట్టి అభ్యర్థియొక్క భాషలో వుంటుంది. అయితే పరీక్ష పంజాబీలోను, గురుముఖ లిపిలోను వుంటుంది. గ్యాని అండ్ బి. ఎ. బోధభాషా, పరీక్ష లాంగ్వేజి పేపర్లు మినహాయించి మిగతాని పంజాబీలో వుంటాయి.

ప్రీ యూనివర్సిటీ పరీక్షకు బోధభాషాలు, ఇంగ్లీషు, పంజాబి.

అడ్మిషన్ ఆఖరుతేది : 15-7-1968. లేట్ ఫీజు రు. 5/- లతో 31-7-1968 వరకు.

ప్రాస్పెక్టసులు, అడ్మిషనీఫారాలు డైరెక్టర్ కార్యాలయం, కరెస్పాండెన్స్ కోర్సు, పంజాబి యూనివర్సిటీ, పాటియాలమండి 0-50 పైసలు, పోస్టల్ ఆర్డరుద్వారా లేదా నగదు చెల్లించి పొందవచ్చును.

డైరెక్టర్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

నెం 2206/డి బి/ ఎస్ ఇ/68 తేదీ. 14-5-68

(ఇంజనీరింగ్ శాఖ)

సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (దారుల్ షఫా)

టెండర్ నోటీస్

వరుస సంఖ్య	కంట్రాక్టు స్వభావం	పని పేరు	అంచనా మొత్తం	ధరావతు 2 1/2%	పూర్తి చేయవలసిన గడువు
1	2	3	4	5	6
1	కె.1-అమ్‌సమ్	ఎ. అంబర్ పేట మురుగు పరిశుభ్రం పథకంకు మొదటి రీచ్‌కి 2/20" ఆర్.సి.సి. హ్యూం పైపులు విస్తరణ ఎస్‌బిఎస్ చేయుట.	112750/-	2820/-	రు. 6 నెలలు
		బి. అంబర్ పేట మురుగు పరిశుభ్రం పథకంకు రెండవ రీచ్‌కు 2/18" ఆర్.సి.సి. హ్యూం పైపుల విస్తరణ ఎస్‌బిఎస్ చేయుట.	37,000/-	925/-	రు. 6 నెలలు

7. సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారికే 12-6-68 మధ్యాహ్నం 3-00 గంటల వరకు తీసుకొని, అదేరోజు సాయంత్రం 4-00గంటలకు తెరువబడును, టెండరుదారుల ప్రతినిధులు హాజరు కావచ్చును.
8. అభిలాషగల టెండరుదార్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారికి దరఖాస్తు పంపి సెట్టుకు పేపర్ కాస్ట్‌తో సహా రు. (10-20)లు చెల్లించే యెడల, టెండరు నోటీసు వివరం, స్పెస్యిఫికేషన్లు, ప్లాన్లు సరఫరా చేయబడును. పేర్కొన్న ఖరీదును బాంక్ మున్సిపల్ ఫండ్ క్రింద హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కమీషనర్ పేర మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి, చలాన్ టెండరు డా